ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

శుక్రవారం, జూన్ 19, 2026

# మైనర్లు బండి నడిపితే స్కూళ్ల పేర్లు బయటపెడ్తాం

## విద్యాసంస్థలకు సజ్జనార్ సార్ గట్టి వార్నింగ్!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19:** రాష్ట్రంలో బడులు తెరిచిన సంధి పిల్లల సేఫ్టీ మీద అధికారులు గట్టిగనే నిఘా పెట్టారు. ఇందులో భాగంగానే రవీంద్రభారతిల హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్కూల్ యాజమాన్యంతో ఒక మీటింగ్ పెట్టారు. ఈ సందర్భంగా సజ్జనార్ గారు స్కూళ్లకు గట్టి హెచ్చరికలు జారీ చేసారు.

మైనర్ పిల్లలు రోడ్ల మీద బండ్లు నడుపుతూ దొరికితే అస్సలు వదిలిపెట్టేదే లేదని సార్ తేల్చి చెప్పారు. "పిల్లలు ఇష్టం వచ్చినట్టు బండ్లు నడపడం, డ్రగ్స్ అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత స్కూళ్ల మేనేజ్‌మెంట్‌లదే" అని అన్నారు. ఒకవేళ మైనర్లు డ్రైవింగ్ చేస్తూ బయట దొరికితే.. వాళ్లు చదివే స్కూళ్ల పేర్లను కూడా పెట్టాల్సి వస్తుందని, ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని యాజమాన్యాలకు వార్నింగ్ ఇచ్చారు. బడి బస్సులు, ఆటోల ఫిట్‌నెస్‌ను కూడా కరెక్ట్‌గా చూసుకోవాలని, పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేస్తే యాక్షన్ గట్టిగనే ఉంటుందని స్పష్టం చేశారు.




బడి పిల్లలకు సర్కారు కానుక.. 22 వస్తువులతో 'స్టూడెంట్ కిట్' 2



మనసు కలచివేసే దారుణం.. భార్యను కట్టేసి కొట్టి.. మూత్రం తాగించిన కిరాతకుడు! 2




ఆరు పదుల వయసుల..అద్భుతమైన లవ్ స్టోరీ: ముసలి జంట ముచ్చటైన పెండ్లి! 2



'దేవుడా..ప్లీజ్..మా అత్త చనిపోయేలా చూడవా.. '..హుండీలో కోడలు వింత కోరిక 3

# రేపు పొద్దుగాలనే పరేడ్ గ్రౌండ్‌లో
# యోగా కౌంట్ డౌన్ షురూ!



- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పక్కా ఏర్పాట్లు
- పదివేల మందితో సామూహిక ఆసనాలు.. హాజరుకానున్న జనం, లీడర్లు, విద్యార్థులు
- ఎల్లుండి దునియా అంతా 12వ ఇంటర్నేషనల్ యోగా డే సంబురాలు
- ఈసారి థీమ్ 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా'
- కోల్ కతా వేడుకల్లో ప్రధాని మోదీ.. రోజుకు అర్ధగంట కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19:**
రేపు పొద్దుగాల 5 గంటలకే హైదరాబాద్ సిటీల యోగా హడావుడి మొదలుకాబోతోంది. ఎల్లుండి (జూన్ 21న) ప్రపంచవ్యాప్తంగా జరగబోయే 12వ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా... కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో '24 గంటల కౌంట్‌డౌన్' సామూహిక యోగాకు సర్వం సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్‌లో దాదాపు పదివేల మంది జనం, విద్యార్థులు, లీడర్లు పాల్గొనేలా పక్కా ఏర్పాట్లు చేశారు. పొద్దుగాలంటే సామూహిక యోగా ప్రదర్శనలు, ప్రాణాయామం, ధ్యానంతో స్టేడియం మార్మోగనుంది. మన నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు...

### రోజుకు అర్ధగంట చేస్తే.. రోగాలన్నీ మటాష్!

రోజూవారి ఉరుకుల పరుగుల జీవితంలో కేవలం అర్ధగంట టైం యోగా కేటాయిస్తే చాలు.. లైఫ్ లాంగ్ గుక్కతిప్పుకోకుండా హెల్తీగా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. యోగా అనేది కేవలం ఒంటిని తిప్పే వ్యాయామం మాత్రమే కాదు.. మనసును, శరీరాన్ని కంట్రోల్‌లో ఉంచే అద్భుతమైన ప్రాచీన భారతీయ జీవన విధానం. కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా ఎవరైనా దీన్ని ఈజీగా ప్రాక్టీస్ చేయవచ్చు. రోజూ ఆసనాలు వేయడం వల్ల బీపీ, దీర్ఘకాలిక రోగాలు అదుపులోకి రావడమే కాకుండా, మానసిక ఒత్తిడి తగ్గదల శక్తి ఫుల్‌గా పెరుగుతుంది. ఇప్పుడున్న డిజిటల్ కాలంలో యూట్యూబ్, ఆన్‌లైన్ క్లాసుల పుణ్యమా అని యోగా పద్ధతులు ఇండ్లల్లోని ప్రతి మూలకూ సులభంగా చేరువయ్యాయి.

### ఈసారి థీమ్ పక్కా 'ముసలితనంలోనూ మురిపెం'!

ప్రతి ఏటా ఒక ప్రత్యేక ఉద్దేశంతో యోగా డే నిర్వహించారు. ఈ ఏడాది 2026 అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' యోగా) అనే థీమ్‌ను ఫిక్స్ చేశారు. వయసు పైబడుతున్నా కూడా ముసలితనం దరిచేరకుండా ఉత్సాహంగా, రోగనిరోధక శక్తితో, ఎవరిమీద ఆధారపడకుండా స్వావలంబనతో బతకడానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని ఈ థీమ్‌ని కోరుతున్నారు. రోగాలు రాకముందే జాగ్రత్త పడటానికి యోగాను మించిన మందు లేదని ఈ థీమ్ వివరిస్తున్నది.

### కోల్‌కతాలో మోదీ యోగాసనాలు

దేశంలో ఈ ఏడాది ప్రధాన జాతీయంగా పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నగరంలో భారీగా ఉన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ వేడుకల్లో పాల్గొని యోగాసనాలు వేయనున్నారు. జూన్ 21న ప్రపంచంలోని అన్ని దేశాలు ఏకతాటిపైకి వచ్చి యోగా సంబురాలు జరుపుకుంటున్నాయి.



### ప్రధాని మోదీ పట్టుదలతోనే 'విశ్వవ్యాప్తం'

మన దేశానికి చెందిన ఈ ప్రాచీన సంప్రదాయం దునియా అంతా పాకడానికి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన కృషే ప్రధాన కారణం. 2014 సెప్టెంబర్‌లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 69వ సమావేశంలో మొదటిసారి అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రతిపాదనను తెచ్చారు. "యోగ మనకు ప్రకృతి ఇచ్చిన అమూల్యమైన కానుక. ఇది కేవలం వ్యాయామం కాదు.. మనతో, ప్రపంచంతో ఏకత్వాన్ని కనుగొనే మార్గం" అని ఆయన చేసిన ప్రసంగానికి ప్రపంచ దేశాల నుంచి భారీ మద్దతు లభించింది. దాంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న ఇంటర్నేషనల్ యోగా డేగా ప్రకటించింది. 2015 జూన్ 21న మొదటి యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ ఏడాది విజయవంతంగా 12వ ఏట అడుగుపెట్టింది. పక్కా పట్టుదలతో ఈ ముచ్చటను విశ్వవ్యాప్తం చేసిన ఘనత మన భారతదేశానికే దక్కింది.

## గ్రాండ్ సక్సెస్ చేయాలి..
### - ఏడెల్లి అజయ్ కుమార్



బర్కత్‌పుర సిటీ ఆఫీసుల ఇయ్యాల ప్రెస్ మీట్ల బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా జనరల్ సెక్రటరీ ఏడెల్లి అజయ్ కుమార్ మాట్లాడిండు.. అంతర్జాతీయ యోగ దినోత్సవం కౌంట్ డౌన్ ను గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరిండు..కిషన్ రెడ్డి సారు ఆధ్వర్యంలో 24 గంటల యోగా డే కౌంట్ డౌన్ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల తో పాటు ఇంకొంతమంది పెద్దమనుషులు ముఖ్య అతిథులుగా వస్తున్నరని తెలిపిండు. యోగ చేసేటోళ్లు, పోరగాళ్లు, ఆడబిడ్డలు, విద్యార్థులు, పిల్లలు, పెద్దలు.. ఇట్ల అందరూ దావత్‌కి వచ్చినట్టు వచ్చి, యోగ ప్రాముఖ్యతను చాటాలని అజయ్ కుమార్ కోరిండు...

# గోల్నాక డివిజన్ గద్దెపై కన్నేసిన బీఆర్ఎస్ యువనేత కాలేరు భరత్..

- పార్టీల, జనాల మంచి పట్టున్న లీడర్!
- తమ్మునికి తోడుగా నిలుస్తున్న యూత్ ఫాలోయింగ్!
- పోటీ చేయాల్సిందేనంటున్న దోస్తులు, అభిమానులు!
- సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్న ముచ్చట!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 19:**
వచ్చే గ్రేటర్ ఎన్నికల ముచ్చట ఇప్పటి నుంచే వేడెక్కుతోంది. అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ నుంచి కారు గుర్తు మీద ఈ సారి యువ నాయకుడు కాలేరు భరత్ పోటీకి సై అంటున్నాడనే ముచ్చట సోషల్ మీడియాలో గట్టిగ నడుస్తోంది. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్న కాలేరు నరేష్ కొడుకే ఈ భరత్... గీయన 2009 సంవత్సరం సంధి బీఆర్ఎస్ పార్టీలనే ఉంటూ యాక్టివ్‌గా పని చేస్తున్నాడు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి గట్టిగనే కష్టపడ్డాడనే పేరుంది. తన చిన్నాన్న కాలేరు వెంకటేష్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంలో భరత్ వెనకుండి నడిపించాడని, తన వంతుగా ఫుల్ సపోర్ట్ ఇచ్చిందని టాక్. గోల్నాక డివిజన్ల మైనార్టీలతో పాటు అన్ని వర్గాల జనాల, పార్టీ కార్యకర్తల భరత్‌కు మంచి పట్టుంది. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల చిన్నాన్న వెంకటేష్ ఆశీస్సులు, పెద్దల దీవెనలతోటి భరత్ బరిలోకి దిగడానికి అంతా సెట్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. గ్రౌండ్ లెవెల్ ల పనులు స్టార్ట్ చేసిందని సమాచారం. ఇక ఈ ముచ్చట సోషల్ మీడియాలో వైరల్ కావడం తోటే..

భరత్ దోస్తులు, అభిమానులు, యూత్ బ్యాచ్ అంతా ఖుషీ అవుతున్నారు. "భరత్ అన్న రావలె.. పోటీ చేయాలె.. గెలవాలె" అంటూ వాట్సాప్ స్టేటస్‌లు, ఫేస్‌బుక్ పోస్టులతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు.మొత్తానికి గొల్నాక బీఆర్ఎస్ టికెట్ రేసుల భరత్ పేరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది



# కాచిగూడల రూ. 40 లక్షలతో సీసీ రోడ్డు పనులు షురూ చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19:**
బస్తీలల్ల జనాల తిప్పలు తప్పించడమే లక్ష్యంగా అంబర్‌పేట నియోజకవర్గంలో డెవలప్‌మెంట్ పనులు స్పీడ్‌గా మారాయి. ఇందులో భాగంగానే కాచిగూడ డివిజన్ నెహ్రూనగర్‌ల ఈ రోజు సుమారు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కొత్తగా వేయబోతున్న సీసీ రోడ్డు పనులను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కొబ్బరికాయ కొట్టి పనులు స్టార్ట్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ.. బస్తీలల్ల రోడ్లు ఖరాబై జనాలు పడుతున్న ఇబ్బందులను చూసి ఈ పనులను చేయించినట్లు చెప్పారు. క్వాలిటీల ఎట్లాంటి రాజీ లేకుండా రోడ్డు పనులు జల్దీ పూర్తి చేసి జనాలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత ఆఫీసర్లను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

# అంబర్‌పేటల రూ. 5 లక్షల సివరేజీ పనులు షురూ చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19:**
అంబర్‌పేట డివిజన్‌లోని చెన్నారెడ్డి సి బ్లాక్‌ల సుమారు ఐదు లక్షల రూపాయల ఖర్చుతో కొత్తగా వేయబోతున్న సివరేజీ పైప్‌లైన్ పనులను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తోని కలిసి కొబ్బరికాయ కొట్టి స్టార్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్‌తో కలిసి చెన్నారెడ్డి నగర్ సి బ్లాక్‌ల అంతా తిరిగారు. బస్తీల కరెంట్ దీపాల సమస్యలు ఉన్నాయని గమనించి, ఆ పనులను జల్దీ పూర్తి చేయాలని అధికారులకు ఆర్డర్ ఇచ్చారు. అట్లనే వర్షాకాలం వస్తోంది కాబట్టి దోమల నివారణకు మందులు కొట్టాలని, ఫాగింగ్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు జీఎం శ్రీధర్ రెడ్డి, డీజీఎం కృష్ణ, ఏఈ ప్రదీప్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, సిబ్బందితో పాటు బీఆర్ఎస్ పార్టీ లీడర్లు, కాలనీ జనాలు ఉన్నారు

# కింగ్ కోటి ఆసుపత్రి రోగులకు పండ్లు పంచిన కాంగ్రెస్ లీడర్లు.. రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19:**
కాంగ్రెస్ సీనియర్ లీడర్, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను హిమాయత్‌నగర్ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.




రాహుల్ బర్త్ డే సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఖిల్ అహ్మద్ ఆధ్వర్యంలో కింగ్ కోటి ఆసుపత్రిలో ఒక మంచి కార్యక్రమం జరిగింది. ఆసుపత్రిల చికిత్స, రోగుల కష్టాలను అడిగి తెలుసుకొని వాళ్లకు పండ్లను పంచి పెట్టిన్రు. ఈ బర్త్‌డే వేడుకలకు హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, ఖైరతాబాద్ డిస్ట్రిక్ట్ యూత్ ప్రెసిడెంట్ హరిధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

రాహుల్ గాంధీ లాంటి గొప్ప లీడర్ పుట్టినరోజు నాడు ఇట్లా పేద రోగులకు సాయం చేయడం సంతోషంగా ఉందని లీడర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ ఎంఏ నయీం, రాజేంద్రప్రసాద్, ఎత్తి రాజ్, పరమేష్, జైస్వాల్, కొండయ్య, పురుషోత్తం, మోసిన్, నజ్జాం, ముజఫర్ తోటి పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ తమ్ముళ్లు ఉన్నారు.

# ఢిల్లీల గట్టిగ మాట్లాడిన మన హైదరాబాద్ ప్రొఫెసర్ తమ్మ కోటి రెడ్డి..

### ఆర్థిక సంఘం మీటింగ్‌ల స్పెషల్ స్పీచ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 19:**
మన హైదరాబాద్‌కు చెందిన 'ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్' వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తమ్మ కోటి రెడ్డి ఢిల్లీలో జరిగిన ఒక పెద్ద ప్రోగ్రాంలో మెరిశారు. న్యూఢిల్లీలోని 'ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్'ల ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశ ఆర్థిక పరిస్థితుల మీద, పాలసీల మీద ఆయన వేదిక పైనుంచి అదిరిపోయే రేంజ్ ల ఒక స్పెషల్ స్పీచ్ ఇచ్చారు. దేశంలోనే పేరుగాంచిన పెద్ద పెద్ద ఆర్థిక మేధావులు ఈ మీటింగ్‌కు వచ్చిండ్రు. ప్రొఫెసర్ తమ్మ కోటి రెడ్డి తో పాటు ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్ , అదే మండలి సభ్యులు ప్రొఫెసర్ చేతన్ ఘటే




ఈ మీటింగ్‌లో పాల్గొన్నారు. వీళ్లతోటి పాటు స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ సహ-సంయోజకులు ప్రొఫెసర్ అశ్విని మహాజన్, అటల్ బిహారీ వాజ్ పేయి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఇ.డి.ఎన్. బాజ్‌పేయి కూడా వేదికను పంచుకున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను ఎట్లా ముందుకు తీసుకెళ్లాలనే దాని మీద ఈ పెద్దలంతా కలిసి గట్టిగనే చర్చలు జరిపిన్రు. మన హైదరాబాద్ ప్రొఫెసర్ దేశ రాజధాని ఇంత పెద్ద లీడర్ మధ్యన స్పీచ్ ఇవ్వడం తోటి మనోళ్లంతా ఖుషీ అవుతున్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## ఐదు రోజుల లాభాల జోరుకు బ్రేక్.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:**

అమెరికా, ఇరాన్ యుద్ధం ముగింపు ప్రకటనతో గత ఐదు రోజులుగా స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో కొనసాగాయి. కాగా ఈ ఐదు రోజుల లాభాలకు బ్రేక్ వేస్తూ.. శుక్రవారం సాయంత్రం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా ఐటీ దిగ్గజం 'ఎక్సంచర్' తన ఆదాయ వృద్ధి అంచనాలను తగ్గించుకోవడంతో ఐటీ రంగ షేర్లలో భారీగా అమ్మకాల ఒత్తిడి వ్యక్తమైంది. దీని ప్రభావంతో దేశీయ సూచీలు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి.

ముగింపు సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 607 పాయింట్లు పతనమై 76,802 వద్ద స్థిరపడగా.. ఎన్ఎస్ఈ నిఫ్టీ 154 పాయింట్లు దిగజారి 24,013 వద్ద ముగిసింది.




## బడి పిల్లలకు సర్కారు కానుక.. 22 వస్తువులతో 'స్టూడెంట్ కిట్'

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్19:**

తెలంగాణలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులను కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమం నేడు అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఈ భారీ బహిరంగ వేదికపై గౌరవ గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఈ కిట్లను స్వయంగా పంపిణీ




చేశారు. ఈ వినూత్న విద్యా కార్యక్రమం ప్రారంభోత్సవానికి సర్కారు విద్యా సంస్థల నుండి దాదాపు 15,000 మంది విద్యార్థులు హాజరుకాగా... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలు, అలాగే వివిధ సామాజిక వర్గాల గురుకుల పాఠశాలల విద్యార్థులందరికీ ఈ పథకం వర్తించనుంది.




## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో అప్‌డేట్..

### ముగిసిన చికోటి ప్రవీణ్ 'సిట్' విచారణ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్19:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా క్యాసినో నిర్వాహకుడు చికోటి ప్రవీణ్ ను సిట్ ఇవాళ సుదీర్ఘంగా విచారించింది. బంజారాహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి హాజరైన చికోటి ప్రవీణ్‌ను వివిధ ప్రశ్నలు అడిగిన అధికారులు ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన చీకోటి ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ.. గతంలో తన ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందంటూ డీజీపీకి ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని ఆయన ఆరోపించారు. ఈ కేసులో కేవలం కొందరివే కాకుండా, ఏకంగా 2 వేలకు పైగా ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు.



నందనవనంలో గురువారం రిటర్నింగ్ వాల్ పనులను ఆర్భాటంగా ప్రారంభిస్తున్న హన్మంతన్న



ఇవే పనులను గత ఏప్రిల్ నెలల ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు.. మాజీ కార్పొరేటర్ బి.పద్మావెంకట్ రెడ్డి

## బాగ్ అంబర్‌పేటలో ముదురుతున్న 'గోడ' పంచాయితీ..

- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ లొల్లి!
- ఒకటే నాలా.. రెండు సార్లు కొబ్బరికాయలు!
- "అధికారుల చుట్టూ తిరిగి, ఫైళ్లు కదిలించినం అంటున్న బీఆర్ఎస్
- మా సర్కార్, మా ఫైసల్.. ఇట్లనే ఉంటది అంటున్న కాంగ్రెస్
- క్రెడిట్ కోసం కాక రేపుతున్న 'రిటర్నింగ్ వాల్' రాజకీయం..
- తలలు పట్టుకుంటున్న లోకల్ జనం..!

**బాగ్ అంబర్‌పేట, జూన్ 19,ఇయ్యాల్టి న్యూస్:** బాగ్ అంబర్‌పేట్ నందనవనంలో నాలా రిటర్నింగ్ వాల్ పంచాయితీ ఇప్పుడు మామూలుగా లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లీడర్ల మధ్య నడుస్తున్న ఈ 'ఓపెనింగ్' లొల్లి చూసి బస్తీ జనాలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఒక్కటే పనాయే.. దానికి రెండుసార్లు కొబ్బరికాయలు కొట్టడమేందిరా భై అని ముచ్చట పెట్టుకుంటున్నారు. "కష్టపడి నిధులు తెచ్చింది మేమే" అని గులాబీ లీడర్లు కాలర్ ఎగరేస్తుంటే.. "ఇవి మా కాంగ్రెసోళ్ల ఫైసల్ రా భయ్.. ఇట్లనే ఉంటది మరి" అని హస్తం లీడర్లు సైగలు చేస్తున్నారు. ఈ లీడర్ల లొల్లి ఎట్లన్నా ఉండనీ.. మా కష్టాలు తీరి, జల్దీ పనులు పూర్తి కావాలని లోకల్ బస్తీ జనం డిమాండ్ చేస్తున్నారు.

### మూడు నెలల ముందే కొట్టిన కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే ..!

అసలు కథేందంటే.. నందనవనం బతుకమ్మ కుంట ఓపెన్ నాలా వల్ల వర్షం వస్తే బస్తీ ఇండ్లల్లోకి నీళ్లు చేరి, పాములు తేళ్లతోని జనం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికే పరిస్థితి ఉంటుంది. దీనికి మోక్షం కలిగించడానికి, రూ. 1.31 కోట్ల వ్యయంతో రిటర్నింగ్ వాల్ నిర్మాణ -నికి మూడు నెలల ముందే (గత ఏప్రిల్ 7న) స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ బి.పద్మావెంకటర్ రెడ్డి కలిసి అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. పనులు కూడా స్టార్ట్ అయినయి."అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి, ఫైళ్లు కదిలించి, ఈ నిధులు అందించింది మాజీ కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి అని బీఆర్ఎస్ క్యాడర్ గట్టిగా చెప్తోంది.

### రాజకీయ కక్షతో బంద్ పెట్టించి.. మళ్లీ 'హన్మంతన్న' ఆర్భాటం!

పనులను కావాలనే రాజకీయ కక్షతో కొందరు ఆపించారని, ఇంచార్జి మంత్రి పొన్న ప్రభాకర్ చేతుల మీదుగా మళ్లీ ఓపెనింగ్ చేయించి మైలేజ్ కొట్టాలని చూశారని బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. కానీ, దానికి మంత్రి గారు ఒప్పుకోక పోవడంతో.. వేరే దారి లేక నిన్న ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు రంగంలోకి దిగిన్రు. ఎలాంటి ప్రోటోకాల్ లేకుండా, ఇప్పటికే ప్రారంభమైన పనులకు మళ్లీ కొబ్బరికాయ కొట్టి 'పునః ప్రారంభోత్సవం' పేరుతో పొలిటికల్ డ్రామా ఆడారని గులాబీ శ్రేణులు ఫైర్ అవుతున్నాయి.అయితే ఇప్పుడున్నది మా సర్కార్, ఇవి మా ఫైసల్.. క్రెడిట్ మాదే, ఇట్లనే ఉంటది రాబై.. అంటూ కాంగ్రెస్ నాయకులు చెబుతున్నరు...

### ఎవరి లొల్లి మాకెందుకు బై.. జల్దీ పనులు కానీయ్రి!

లీడర్ల ముచ్చట ఎట్లున్నా.. బస్తీ జనం మాత్రం ఈ పొలిటికల్ డ్రామాలు చూసి విసిగిపోతున్నారు. శంకుస్థాపనల పేరుతో టైం వేస్ట్ చేయకుండా, వర్షాలు ముంచుకొచ్చే లోపే ఈ రిటర్నింగ్ వాల్ పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. "మీ లొల్లిలు, మీ క్రెడిట్ పంచాయితీలు మాకొద్దు సార్.. వాన పడితే మా ఇండ్లు మునుగు తున్నాయి. ఎవడు కొబ్బరికాయ కొడితే మాకేంది? జల్దీ పని పూర్తి చేసి మా ప్రాణాలు కాపాడండి!" అని లోకల్ జనం కరాఖండిగా చెప్తున్నారు. భవిష్యత్తులోనైనా ఈ ప్రచార ఆర్భాటాలు పక్కన పెట్టి డెవలప్‌మెంట్‌పై ఫోకస్ పెట్టాలని కోరుతున్నారు.

## విధానాల్లో మార్పు రావాలి

### రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల్లో మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్19:**

లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ యువతకు ఉపాధి, అవకాశాల కల్పనే రాహుల్ గాంధీ ప్రధాన లక్ష్యమని అన్నారు. జాబ్ మేళాలో పాల్గొన్న యువతకు శుభాభినందనలు తెలియజేస్తూ, యువతే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడని ఆయన అన్నారు.

ఉద్యోగ నియామక పరీక్షలలో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది యువత తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "ఉద్యోగాలు రావాలంటే విధానాల్లో మార్పు రావాలి" అని పేర్కొన్నారు.



## ఆరు పదుల వయసుల..అద్భుతమైన లవ్ స్టోరీ
## ముసలి జంట ముచ్చటైన పెండ్లి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:**

ప్రేమ పుట్టడానికి ఈడుతోని, తోడు దొరకడానికి వయసుతో సంబంధం లేదు మొర్రో అని నిరూపించింది ఈ వృద్ధ జంట. మధ్యప్రదేశ్‌కు చెందిన 60 ఏండ్ల ఘన్‌శ్యామ్ మీనా, అదే వయసున్న గౌరా



బాయితోని లవ్ మ్యారేజ్ చేసుకొని వార్తల్లో నిలిచారు. ఘన్‌శ్యామ్ భార్య చనిపోయినప్పటి సంధి ఇంట్ల అందరున్నా ఏకాకిలా బతుకుతున్నాడు. అటు రాజస్థాన్‌కు చెందిన గౌరా బాయి మొగుడు నాలుగేండ్ల కింద చచ్చిపోతే.. కోడలి వేధింపులు, బంధువుల హేళనలతోని నరకం చూసింది. సరిగ్గా 15 రోజుల కిందట ఘన్‌శ్యామ్ ఒక గుడి దగ్గరున్న టీకొట్టు కాడికి పోయినప్పుడు అక్కడ గౌరా బాయి పరిచయమైంది. కష్టాలు ఒక్కటే కావడంతో ఇద్దరి మనసులు కలిశాయి. ఒకరికొకరు తోడుండాలని డిసైడ్ అయి, మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు.

"చరమాంకంలోనైనా వీళ్లకు నచ్చిన తోడు దొరికింది" అని జనాలు మెచ్చుకుంటున్నారు.

### మరో ముచ్చట: 70 ఏండ్ల తాత.. 35 ఏండ్ల ముద్దుగుమ్మ!

ఇట్లాంటిదే ఇంకో క్రేజీ ముచ్చట ఛత్తీస్‌గఢ్‌ల జరిగింది. 70 ఏండ్ల దాదూరామ్ గంధర్వ అనే తాత.. సగం వయసున్న 35 ఏండ్ల మహిళతోని ప్రేమల పడ్డాడు.

ఇంకేముంది.. ఇద్దరు కలిసి శివుని గుళ్లో పెండ్లి చేసుకున్నారు. పెండ్లి కొడుకైన తాత, నవవధువు పక్కన నిలబడి మీసం తిప్పిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది! యువతకే కాదు.. ముసలోళ్లకు కూడా లవ్ స్టోరీలు ఉంటాయని ఈ జంటలు ప్రూవ్ చేసిన్రు.

## మనసు కలచివేసే దారుణం..
### భార్యను కట్టేసి కొట్టి.. మూత్రం తాగించిన కిరాతకుడు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:**

కట్టుకున్నోడే కాలయముడైండు. అనుమానంతో కళ్లు మూసుకుపోయి, పిల్లల ముందు భార్యను పశువుకన్నా హీనంగా హింసించిన ఘోర సంఘటన ఛత్తీస్‌గఢ్‌ల జరిగింది.

తార, జితేంద్ర ఘసియా అనేటోళ్లు 15 ఏండ్ల కిందట ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. వీళ్లకు నలుగురు పిల్లలు. అయితే, మొగుడి వేధింపులు భరించలేక తార పిల్లలను తీసుకొని విడిగా ఉంటోంది. ఇండ్లల్ల పనులు చేసుకుంటా రెక్కల కష్టంతో పిల్లలను సాదుకుంటోంది.

కానీ, జూన్ 14న తాగి వచ్చిన జితేంద్ర.. ఆమె ఉంటున్న ఇంటికొచ్చి లొల్లి చేసిండు. వేరేటోళ్లతో సంబంధాలున్నాయని లేనిపోని నిందలు వేసిండు.అంతటితో ఆగకుండా.. నలుగురు



పిల్లల ముందు తార కాళ్లు, చేతులు కట్టేసి ఇష్టం వచ్చినట్టు కొట్టిండు. జుట్టు కత్తిరించి, ముఖానికి నల్లరంగు, ఇంజిన్ ఆయిల్ పూసి రాక్షసానందం పొందిండి.

కన్నపిల్లలతోనే తల్లి చెంపల మీద కొట్టించిండు. అంతటితో ఆ కసాయి నిండలేదు..

పిల్లల్లో ఒకరితో మూత్రం తాగించడమే కాకుండా, తను కూడా ఉచ్చపోసి బలవంతంగా భార్యతో తాగించిండు. చంపేస్తానని బెదిరించిండు. దెబ్బలకు తాళలేక ఒళ్లంతా గాయాలైన తార.. ధైర్యం చేసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. "నాకు న్యాయం కావాలె, ఆ పాపాత్మునికి శిక్ష పడాలె" అని కన్నీరుమున్నీరైంది.

పోలీసులు కేసు బుక్ చేసి, ఆ కిరాతకుడిని జైలుకు పంపించారు. ఈ ఘోరానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చూసిన జనం.. "ఇంతకన్నా దుర్మార్గం ఇంకోటుంటదా" అని ఛీత్కరిస్తున్నారు.

## మల్కాజ్‌గిరి రౌడీలకు భయపడొద్దు..
## కార్యకర్తలకు అండగా ఉంటాం : కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్19:**


మల్కాజ్‌గిరి లో రౌడీయిజానికి పాల్పడుతున్న నాయకుడికి బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. శుక్రవారం మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్కాజ్‌గిరిలో ఒకడు నేను గూండాను, రౌడీని అంటున్నాడు. నిన్ను కొట్టే రౌడీలు, గూండాలు మా దగ్గర కూడా చాలా మంది ఉన్నారని స్పష్టం చేశారు. ఏ రౌడీ వచ్చినా భయపడ వద్దని అవసరమైతే తానే అక్కడికి వస్తానని భరోసా ఇచ్చారు. పొరపాటున నాయకులు, కార్యకర్తలపై ఏ చిన్న కేసు పెట్టినా విడిపించుకుంటామని కార్యకర్తల్లో జోష్ నింపారు. అడ్డగోలు మాటలు చెప్పి నోటికొచ్చిన హామీ



లిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 100 రోజుల్లోనే 420 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి 900 రోజులు అయింది. హామీల అమలు ఇంకెప్పుడు చేస్తారని నిలదీశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ రీ-ఎగ్జామ్‌కు లైన్ క్లియర్
### -ఆ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:** వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్? రీ ఎగ్జామ్?కు లైన్? క్లియర్? అయ్యింది. ఈ పరీక్షను నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జూన్ 21న జరగబోయే రీ ఎగ్జామ్? యథాతథంగా కొనసాగుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇటీవల పరీక్ష నిలిపివేయాలంటూ కొందరు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు నిరాకరించింది. పిటిషన్లను అత్యవసరంగా విచారణ జరపాలంటూ అభ్యర్థుల తరఫు న్యాయవాది కోరగా



ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసం దాన్ని తోసిపుచ్చింది. నీట్‌కు సంబంధించిన అన్నీ పిటిషన్లు జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం ముందుకు వెళ్లాయని వీటిని కూడా ఆ ధర్మాసనమే విచారిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు వేసిన పిటిషన్లలో అత్యవసర పరిస్థితి లేదని ఆయన తేల్చిచెప్పారు. పేపర్ లీకేజీ, అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో సమస్యలు ఉన్నాయన్న పిటిషన్లను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టివేసింది



## రాహుల్ గాంధీకి బర్త్‌డే విషెస్ తెలిపిన ప్రధాని మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:**

పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బర్త్‌డే సందర్భంగా ప్రధాని మోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేశారు. నేటి 56 సంవత్సరంలోకి అడుగుపెట్టిన రాహుల్‌కు దేశంలోని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా రాహుల్‌కు బర్త్‌డే విషెస్ తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ ప్రజా సేవలో కొనసాగాలని ఖర్గే ఆకాంక్షించారు. కాగా, రాహుల్ గాంధీ జూన్ 19, 1970లో ఢిల్లీలోని హోలీ ఫ్యామిలీ హాస్పిటల్‌లో జన్మించారు.

## ఒప్పందం కుదిరిన కొన్నిగంటలకే లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి- 16 మంది మృతి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:**

అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే లెబనాన్‌పై ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున దాడులు చేసింది. దక్షిణ లెనాన్‌లోని నబతియే జిల్లాలో అర్ధరాత్రి జరిపిన వైమానిక, రాకెట్ దాడుల్లో 16మంది మృతి చెందారు. కొందరు గాయపడటం లేదా గల్లంతయ్యారు. అనేక నివాసాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు అంతర్జాతీయ వార్తా ఏజెన్సీలు తెలిపాయి. ఈ ప్రాంతంలో ఇజ్రాయెల్ సేనలు జరిపిన అతిపెద్ద దాడుల్లో ఇదొకటని పేర్కొన్నాయి. నబాతియే నగరంతోపాటు కఫర్ జౌజ్, కఫర్ రెమాన్, జెబ్షెన్ చుట్టుపక్కల అనేక పట్టణాల్లో ఈ దాడులు జరిగినట్లు అంతర్జాతీయ వార్త ఏజెన్సీలు తెలిపాయి. ఆ తర్వాత వరుస వైమానిక దాడులు కఫర్ టిబ్నిట్, రేహాన్ వంటి




ఎత్తైన ప్రాంతాల్లో జరిగినట్లు తెలిపాయి. ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల కారణంగానే అమెరికా-ఇరాన్ మధ్య జెనీవాలో శుక్రవారం జరగాల్సిన చర్చలు వాయిదాపడినట్లుగా భావిస్తున్నారు. ఫలితంగా పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## 'దేవుడా..ప్లీజ్..మా అత్త చనిపోయేలా చూడవా..

# ..హుండీలో కోడలు వింత కోరిక

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:** అత్తను తల్లిలా చూసుకోవాలని చెబుతుంటారు. పెళ్లి తరవాత అత్తింట్లో తల్లి ఉండదు కాబట్టి అక్కడ అత్తామామలే తల్లిదండ్రులుగా భావిస్తూ జీవించాలని అంటారు. అయితే ఎంత చెప్పుకున్నా అత్తా కోడళ్ల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు కామన్. కొన్ని సార్లు తిట్టుకుంటే మరికొన్నిసార్లు ప్రేమగా ఉంటారు. కానీ ఓ కోడలు మాత్రం దేవుడిని ఎవరూ కోరని కోరిక కోరింది. తన అత్త వేధింపులు తట్టుకోలేకపోతున్నానని, ఆమె త్వరగా చనిపోయేలా చూడాలని రూ.20 నోటుపై రాసి హుండీలో వేసింది. ఈ ఘటన అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలంలో చోటు చేసుకుంది. గ్రామంలోని పంపనూరు సుబ్రహ్మణ్వేశ్వర స్వామి ఆలయంలో ఈ ఘటన జరిగింది. ఆలయ హుండీలోని డబ్బులను లెక్కిస్తున్న సమయంలో పూజారికంట ఓ రూ.20 నోటు పడింది. నోటుపై ఏదో రాసి ఉన్నట్టు కనిపించడంతో తీసుకుని




చదవగా అందులో .. స్వామీ.. మా అత్త వేధింపులు తట్టులేకపోతున్నా.. త్వరగా చనిపోయేలా చూడు అంటూ రాసి ఉంది. అది చదివిన పూజారి కంగు తిన్నాడు. ప్రస్తుతం నోటు ఫోటో సోషల్ మీడియాలో సైతం వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్లు ఆ కోడలిపై మండిపడుతున్నారు.

## 'హుషారు' బ్యూటీ రమ్య పసుపులేటి కిర్రాక్ పిక్స్.. పిల్ల చాలా హాట్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19:**
హుషారు సినిమాతో వెండితెరకి పరచయమైంది రమ్య పసుపులేటి. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ ఆ తర్వాత మైల్స్ ఆఫ్ లవ్, ఫస్ట్ ర్యాంక్ రాజు వంటి సినిమాల్లో యాక్ట్ చేసింది. ఇక పలు వెబ్ సిరీస్‌లలో కూడా రమ్య నటించింది.సోషల్ మీడియా ద్వారా ఈ చిన్నది చాలా క్రేజ్ తెచ్చుకుంది. అందం అభినయం ఉన్న ఈ బ్యూటీ సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో సినిమాల్లోకి అడుగుపెట్టింది. టిక్ టాక్ వీడియోలు, ఇన్ స్టా గ్రామ్ రీల్స్ ద్వారా ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. హుషారు సినిమాలో నటించింది ఈ చిన్నది.



## లోపల ఇన్నర్ వేసుకోకుండా.. అన్నీ కనిపించేలా రెచ్చిపోయిన అయేషా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19:** బాలీవుడ్ బ్యూటీ అయేషా శర్మ అందాల ఆరబోతలో తగ్గేదే లే అంటుంది. అక్కను మించి బోల్డ్ పిక్స్‌తో నెట్టింట రచ్చ చేస్తోంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన పిక్స్ కుర్రాళ్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

## సెక్సీగా స్టైలిష్ లుక్స్.. రోజ్ సర్దన

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19:** హీరోయిన్ రోజ్ సర్దన తాజాగా సెక్సీగా మోడ్రన్ డ్రెస్ లో స్టైలిష్ గా కనిపిస్తున్న ఫొటోలు షేర్ చేసింది. ఇవి వైరల్ అవుతున్నాయి.





### కరీనా కపూర్

# క్రైమ్ థ్రిల్లర్

## 'దైరా' సినిమా విడుదల తేదీ ఫిక్స్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19:**
బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ తన అద్భుతమైన నటనతో, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారు. 2024లో సింగం అగైన్, క్రూ వంటి చిత్రాలతో మెప్పించారు. ఇక ఇప్పుడు కరీనా కపూర్ క్రైమ్ థ్రిల్లర్ 'దైరా' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. మాలీవుడ్ వర్సటైల్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని భారీ నిర్మాణ సంస్థలు జంగ్లీ పిక్చర్స్, పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మోస్ట్ అవేటెడ్ సినిమా విడుదల తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 18, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మేఘనా గుల్జార్ దర్శకత్వం వహిస్తుండగా.. జంగ్లీ పిక్చర్స్ బ్యానర్‌తో ఆమెకు ఇది మూడవ కొలాబరేషన్ కావడం విశేషం. వెండితెరపై ఎప్పుడూ ఊహించని విధంగా, పవర్‌హౌస్ పర్‌ఫార్మర్స్‌గా గుర్తింపు తెచ్చుకున్న కరీనా కపూర్, పృథ్వీరాజ్ సుకుమారన్‌లను ఈ సినిమా ద్వారా మొదటిసారి జంటగా ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. పెన్ మరుధర్ సంస్థ ఈ భారీ క్రైమ్ థ్రిల్లర్‌ను పంపిణీ చేస్తోంది. ఈ క్రేజీ కాంబినేషన్ మేఘనా గుల్జార్ మార్క్ మేకింగ్‌తో 'దైరా' సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## బుచ్చి బాబుకు షాక్ ఇచ్చిన మహేశ్‌బాబు?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19:** టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన టాక్ చక్కర్లు కొడుతోంది. దర్శకుడు బుచ్చిబాబు సానా, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో ఒక సినిమా వస్తుందనే టాక్ గతంలో బలంగా వినిపించింది. పెద్ది సినిమా కంటే ముందే బుచ్చిబాబు.. మహేష్‌కు ఓ స్టోరీ లైన్ చెప్పాడని, దానిపై కొంత వరకు డెవలప్‌మెంట్ కూడా జరిగిందని ఇండస్ట్రీ వర్గాల మాట. మహేష్ వారణాసి పూర్తి అయిన తర్వాత బుచ్చిబాబు సినిమా చేస్తారని కూడా ఊహాగానాలు వినిపించాయి.

అయితే లేటెస్ట్ టాక్ ప్రకారం మహేష్ బాబు ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి చూపించడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. పెద్ది సినిమాకు వచ్చిన మిక్స్‌డ్ టాకే ఇందుకు కారణమని గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఇక మహేష్ బాబు ఇప్పుడు తన ప్రాజెక్ట్ కోసం దర్శకుడు ప్రశాంత్ నీల్ వైపు చూస్తున్నాడనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ప్రస్తుతం షూటింగ్‌లో ఉన్న వారణాసి ప్రాజెక్ట్‌లో తన పార్ట్ షూటింగ్‌ను ఆగస్టులోపు పూర్తిచేసే ప్లాన్‌లో ఉన్నారట మహేష్. ఆ తర్వాత షార్ట్ బ్రేక్ తీసుకుని.. ప్రశాంత్ నీల్ చెప్పే కథ వినే అవకాశముందని టాక్. ఈ లెక్కన బుచ్చిబాబు ప్రాజెక్టు పూర్తిగా పక్కన పడుతుందా.? లేక కాస్త టైమ్ తీసుకుని మహేష్, బుచ్చిబాబు కాంబోను మళ్లీ తెరపైకి తేస్తారా.? అనేది ఆసక్తికరంగా మారింది.

# రూ.6 వేల చలాన్ వేసిన పోలీసుకే షాక్..

## మీ హెల్మెట్ ఎక్కడ అంటూ సుక్కలు చూపిండు...

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఒక ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకు భారీ జరిమానా విధించిన పోలీసు అధికారికే ఓ యువకుడు ఎదురుప్రశ్నలు వేయడం చర్చనీయాంశంగా మారింది. చట్టం అందరికీ సమానంగా వర్తించాలనే అంశాన్ని ప్రస్తావిస్తూ అతడు అడిగిన ప్రశ్నలకు నెటిజన్లు పెద్ద ఎత్తున మద్దతు




తెలుపుతున్నారు.వివరాల ప్రకారం, హెల్మెట్ లేకుండా బైక్ నడుపుతున్న ఒక యువకుడిని ట్రాఫిక్ పోలీసులు తనిఖీల సమయంలో ఆపారు. హెల్మెట్ ధరించకపోవడంతో పాటు వాహనం నంబర్ ప్లేట్ కూడా దెబ్బతిన్నట్లు గుర్తించిన పోలీసులు అతనికి మొత్తం ?6,000 జరిమానా విధించారు. భారీ మొత్తంలో చలాన్ రావడంతో యువకుడు షాక్‌కు గురయ్యాడు. అయితే జరిమానాపై వాదనకు దిగకుండా, తనకు జరిమానా విధించిన పోలీసు అధికారిపైనే దృష్టి పెట్టాడు. అతనికి జరిమానా విధించిన పోలీసు అధికారి కూడా హెల్మెట్ లేకుండానే బైక్ నడుపుతున్నట్లు యువకుడు గమనించాడు.

దీంతో వెంటనే అతడిని వెంబడిస్తూ వీడియో రికార్డ్ చేయడం ప్రారంభించాడు. "సామాన్య ప్రజలు హెల్మెట్ లేకుంటే భారీ జరిమానాలు విధిస్తున్నారు. మరి మీరు హెల్మెట్ లేకుండా ఎలా తిరుగుతున్నారు? మీకు కూడా చలాన్ వేస్తారా?" అంటూ సూటిగా ప్రశ్నించాడు. ఈ సంభాషణ మొత్తాన్ని తన మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.వీడియో బయటకు వచ్చిన కొద్ది గంటల్లోనే వేలాది మంది వీక్షించారు. నెటిజన్లు యువకుడి ధైర్యాన్ని ప్రశంసిస్తూ స్పందిస్తున్నారు. చట్టం అమలు చేసే అధికారులు కూడా అదే నిబంధనలను పాటించాలని, లేదంటే ప్రజల్లో తప్పు సంకేతాలు వెళ్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. మరికొందరు "చట్టం ముందు అందరూ సమానమే" అనే సూత్రాన్ని గుర్తు చేస్తూ వ్యాఖ్యలు చేశారు.

## ధనుష్ 'ఓం'లో పవర్ ఫుల్ పాత్రలో మెగాస్టార్..

### దర్శకుడి కామెంట్స్‌తో భారీ హైప్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19:**
కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ఫుల్ బిజీ బిజీగా ఉన్నారు. ఓ వైపు పవర్‌ఫుల్ కథలతో తనదైన ముద్ర వేసుకుంటూ దూసుకుపోతూనే.. నిర్మాతగా, దర్శకుడిగా కూడా ఎన్నో చిత్రాలను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఆయన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ డి-55 చిత్రం 'ఓం'. రీసెంట్‌గా 'అమరన్' సినిమాతో భారీ బ్లాక్‌బస్టర్ అందుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియసామి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఇందులో ధనుష్ సరసన డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల, స్టార్ బ్యూటీ సాయి పల్లవి హీరోయిన్లుగా నటిస్తుండగా, మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న డైరెక్టర్ రాజ్ కుమార్.. మమ్ముట్టి గారిని ఈ ప్రాజెక్ట్‌లోకి ఎలా తీసుకువచ్చారు, సినిమాలో ఆయన క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది అనే ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఈ సినిమా కథను మమ్ముట్టి గారికి వినిపించడం కోసం నేను దాదాపు 7 నెలల పాటు నిరంతరం సంప్రదించడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాను. ఆయన బిజీ షెడ్యూల్



వల్ల కలవడం కుదరలేదు. అంతేకాకుండా, త్వరలోనే మమ్ముట్టి పాత్రకు సంబంధించిన ఒక ప్రత్యేకమైన గ్లింప్స్ ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఆయన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. అభిమానుల్లో అంచనాలు నెలకొన్నాయి.

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:** ఏపీ ప్రకాశంజిల్లా చీమకుర్తి మండలం కె.వి అగ్రహారంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ముగ్గురు కూతుళ్లను చంపి అనంతరం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు తండ్రి సుధాకర్. ముగ్గురు కూతుళ్లు అచ్యుత(11), పూజిత (9), లోహిత (8)లుగా గుర్తించారు. ఈ దారుణ ఘటనకు కుటుంబ కలహాలే కారణంగా తెలుస్తోంది. భార్య వదిలేసి వెళ్లిందన్న మనస్థాపంతో ముగ్గురు కూతుళ్లను చంపి అనంతరం తండ్రి సుధాకర్ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు భావిస్తున్నారు.ఓ గ్రానైట్ క్వారీలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్న సుధాకర్‌కు భార్యకు మధ్య గత కాలంగా విబేధాలు నడుస్తున్నాయి. ఈ నేపధ్యంలో ఇటీవల భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. పలుమార్లు భార్యను తిరిగి తీసుకొచ్చేందుకు సుధాకర్ ప్రయత్నించి విఫలమయ్యాడు. తన తల్లితో కలిసి ఉంటున్న సుధాకర్ ముగ్గురు కూతుళ్ళను వదిలేసి వెళ్ళిపోయిన భార్యపై కోపంతో క్షణికావేశంలో తన ముగ్గురు కూతుళ్ళను చంపి అనంతరం ఆత్మహత్య చేసుకున్నట్టు భావిస్తున్నారు. ఈరోజు ఉదయం ముగ్గురు కూతుళ్లు నిద్రపోతున్నారని, వాళ్ళను ఇప్పుడు లేపవద్దని తన తల్లికి చెప్పాడు. కూతుళ్ళ కోసం బ్రేక్‌ఫాస్ట్ తీసుకొస్తానని తన తల్లితో చెప్పి బయటకు వెళ్లిన సుధాకర్ గ్రామ శివారులో చెట్టుకు




ఉరివేసుకుని కనిపించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మంచంపై నిద్ర పోతున్న స్థితిలోనే చనిపోయి పడిఉన్న ముగ్గురు కూతుళ్ళ ఒంటిపై గాయాలు లేకపోవడంతో విషమిచ్చి లేదా గొంతు నులిమి చంపి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396